STUAP
రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
STU
H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# C.P.S CONTRIBUTION - 25% పాక్షిక ఉపసంహరణ

**కూర్పు:**శ్రీ డి.దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బ్రాహ్మణపల్లి పిడుగురాళ్ళ మం.,గుంటూరు జిల్లా.9949407437.
శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ. మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా) పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9290794844

**Cir.Memo No.F2/3058/2013, Dated: 29/10/2018 of DTA., AP., Amaravathi** వారి యొక్క సమగ్రమైన సూచనలు అనుసరించి ఉద్యోగి యొక్క ప్రాన్ అకౌంటు నందు జమ కాబడిన ఉద్యోగి 10% కంట్రిబ్యూషన్ మొత్తం నుండి (ప్రభుత్వ కంట్రిబ్యూషన్ 10%మినహాయించి) **పాక్షిక ఉపసంహరణగా లోను** మొత్తము 25%మించకుండా మాత్రమే క్రింద తెలుపబడిన నియమ నిబంధనలు అనుసరించి మరలా తిరిగి చెల్లించే విధంగా లేకుండా పొందేందుకు వెసులుబాటును ఉపాధ్యాయ సంఘాల పోరాటాల ప్రాతినిధ్యం మేరకు ప్రభుత్వం ఈ అవకాశము కల్పించింది.

**ముఖ్యమైన నిబంధనలు:**

1) నూతన పెన్షన్ స్కీములో చేరిన కనీసం 3 సం॥ల పూర్తి కాబడిన వారే అర్హులు.
2) చందా దారుడు తన సర్వీసు మొత్తంలో గరిష్టంగా మూడు సార్లు మాత్రమే ఉపసంహరణకు అనుమతిని యిస్తారు.
3) పాక్షిక ఉపసంహరణకు ఫారం నెం: 601 PW ద్వారా మాత్రమే సమర్పించవలసి యున్నది.

## పాక్షిక ఉపసంహరణ ఏ అవసరం నిమిత్తం & జత పరచవలసిన ధృవపత్రములు

1) పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం - చట్టబద్ధంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది.
(Attested copy of admission letter of the institute along with Fee Schedule)

2) పిల్లల వివాహ ఖర్చుల నిమిత్తం - చట్టబద్ధంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది.
Self – Declaration (annexed herewith)

3) గృహ నిర్మాణం నిమిత్తం లేదా ప్లాట్ కొనుగోలు నిమిత్తం.
Attested copy of Title documents of the Property, Approved Plan and Self-declaration (or) Loan offer letter from a housing finance company/ Bank; and self-declaration (annexed herewith)

4) చందా దారుడు, భార్య, పిల్లలు, చందా దారుని మీద ఆధారపడిన తల్లిదండ్రులకు క్రింద తెలుపబడిన వైద్య ఖర్చుల నిమిత్తం. (Certificate form Doctor)
1)Cancer, 2) Kidney Failure, 3) Primary Pulmonary Arterial Hypertension, 4)Multiple Sclerosis, 5) Major Organ Transplant, 6) Coronary Artery Bypass Graft, 7) Aorta Graft Surgery, 8) Heart Valve Surgery, 9) Stroke, 10)Myocardial Infarction, 11) Coma, 12) Total blindness, 13) Paralysis, 14) Accident of Serious / Life threatening nature 15) any Other critical illness of a life threatening nature as stipulated in the circulars, guidelines or notifications issued by the authority from time to time.

5) చందా దారుడు మానసిక, శారీరక, ఆరోగ్య కారణాల దృష్ట్యా అశక్తుడైనపుడు
Certificate from Doctor; and expenses vouchers.

పై తెలుపబడిన అవసరాల దృష్ట్యా ఉద్యోగి **www.npscra.nsdl.co.in** & **www.cra-nsdl.com** వెబ్సైట్ ఒపెన్ చేసి Transact Online Option నందలి Partial with drawal in Tier-1 లో సమాచారం నమోదు/అప్‌లోడ్ చేసిన తదుపరి రిఫరెన్సు నెంబరు జనరేటర్ అవును.తదుపరి సంబందిత ప్రొఫార్మా 601PW డౌన్‌లోడ్ చేసి సంబంధిత ధృవపత్రాలతో డిడిఓ గారి ద్వారా తగుచర్య నిమిత్తం ట్రెజరీ వారికి సమర్పించగా వారు పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆథరైజ్డ్ చేసి CRA,Mumbai వారికి సమర్పించగా, వీరు పరిశీలించి డైరక్ట్‌గానే ఉద్యోగి బ్యాంకు ఖాతా నందు **ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఆన్‌లైన్** ద్వారా జమ చేయబడును.

**Cir.Memo No.F2/3058/2013, Dated: 19/07/2021 of DTA., AP., Amaravathi**
వారి ఉత్తర్వులు ప్రకారంగా ఎటువంటి సపోర్టు డాక్యుమెంట్సు అప్‌లోడ్ చేసే పని లేకుండానే ఆఫ్‌లైన్ / ఆన్‌లైన్ ద్వారా ప్రొఫార్మా 601PW తో పాటుగా ఒక్క **సెల్ఫ్ డిక్లరేషన్** ను జత చేసి మాత్రమే 25% పాక్షిక ఉపసంహారణ పొందే విధంగా ఉద్యోగులకు ట్రెజరీ వారు సులభతరం చేయడం జరిగింది.

**Cir.Memo No.F2/3058/2013, Dated: 14/09/2021 of DTA., AP., Amaravathi**
వారి ఉత్తర్వులు ప్రకారంగా ది.01-09-2021 నుండి ఆన్‌లైన్ ద్వారానే స్వంతంగా ఉద్యోగే డి.డి.ఓ. / ట్రెజరీ వారి ప్రమేయం లేకుండా **ఆప్షన్ - ఎ** OTP Based లేక **ఆప్షన్ - బి** Aadhar e-Sign Based ద్వారా పాక్షిక ఉపసంహారణ పొందే విధంగా ట్రెజరీ వారు ఇంకా సులభతరం చేయడం జరిగింది.

కాని ఈ పద్ధతిలో ఏమైనా అప్‌డేషన్ (**Bank Updation /FATCA or CRS Updation** ) వలన ఆటంకం ఏర్పడితే పాత పద్ధతి ద్వారానే మాన్యువల్‌గానే సంబంధిత ధృవపత్రాలు డిడిఓ గారి ద్వారా ట్రెజరీ వారికి పాక్షిక ఉపసంహారణ కొరకు తగుచర్య నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలి.

**Cir.Memo No.F2/3058/2013, Dated: 16/11/2021 of DTA., AP., Amaravathi**
వారి ఉత్తర్వులు ప్రకారంగా పాక్షిక ఉపసంహారణ నిమిత్తంగా **Bank Updation /FATCA or CRS Updation** తర్వాత కూడా ఉద్యోగే ఆన్‌లైన్‌లో వివరాలు సబ్‌మిట్ చేయు సంధర్భంలో **PENNY DROP VERIFICATION** అనే OPTION గాని UN-SUCCESSFULL గా ఆటంకము వస్తే పాత పద్ధతి ద్వారానే మాన్యువల్‌గానే సంబంధిత ధృవపత్రాలు డిడిఓ గారి ద్వారా ట్రెజరీ వారికి తగుచర్య నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలి.

**పై విధంగా పాక్షిక ఉపసంహారణ కొరకు ఉద్యోగి ఆన్‌లైన్ చేయు సంధర్భంలో క్రింద తెలుప బడిన ఆటంకాలు వస్తాయి.వీటిని కొన్ని ఉద్యోగే మరియు కొన్ని ట్రెజరీ వారి ద్వారానే తప్పనిసరిగా క్రింద తెలుపబడిన ప్రకారంగా అప్‌డేషన్ చేసి మాత్రమే ఆన్‌లైన్ నందు సబ్‌మిట్ చేయాలి.**

*1.**FATCA/CRS(Foreign Accounts Tax Compliance Act/Common Reporting Standard) Self Declaration.**

దీనిని www.cra-nsdl.com వెబ్‌సైట్ ఒపెన్ చేసి **Demographic Changes** లోని **FATCA-Self Certificate** అనే **Option** ద్వారా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సబ్‌మిట్ చేస్తే సరిపోతుంది. ట్రెజరీ వారి ప్రమేయం లేకుండానే ఉద్యోగే స్వంతగానే చేసుకొనవచ్చు..

*2.**BANK DETAILS UPDATATION**

దీనిని www.cra-nsdl.com వెబ్‌సైట్ ఒపెన్‌చేసి **Demographic Changes**లోని **Updation Personnel Details** నందలి **Bank Updation** అనే అప్షన్ ద్వారా వివరాలు నమోదు పరచి, సంబంధిత డాక్యుమెంట్స్ **Upload** చేసి సబ్‌మిట్ చేయగా రిఫరెన్సు నెంబరు జనరేటర్ అవుతుంది. తదుపరి చర్యగా **Annexure – NE 5** నందు బ్యాంకు వివరాలు నమోదు పరచి ట్రెజరీ వారికి తగుచర్యగా ప్రతిపాదనలు సమర్పించగా ట్రెజరీ వారు ఆన్‌లైన్‌లో **Authorasation** చేయగా **Updation** అయిపోతుంది

*3.**SHIFTING FORM UPDATION**

కొందరి ఉద్యోగులకు వెబ్‌సైట్ ఓపెన్ చేస్తుంటే వివరాలు రావు. దీనికి కారణం ఉద్యోగి బదిలీ అయిన సంధర్భంగా ఒక ట్రెజరీ నుండి మరోక ట్రెజరీకి ట్రాన్స్‌ఫర్ బదిలీ అయిన ఉద్యోగి వివరాలు రావు.దీనికి గాను **Memo No.F2/13188/2013,Dt.19/7/2016&28/02/2020 of DTA,AP Amaravathi** వారి ఉత్తర్వులు ప్రకారంగా సంబంధిత ట్రెజరీ వారికి డిడిఓ వారి ద్వారా Shifting Prescribed Form సమర్పించాలి.

పై విధంగా పాక్షిక ఉపసంహారణకు అవసరమైన అన్ని ఫారాలు మరియు డిడిఓ కవరింగు లెటర్స్ & ఇతర CPSకు చెందిన అన్నియూ www.palnadu.stuap.org **website** నందు లభించును.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర,గుంటూరు జిల్లాశాఖ వారి యొక్క అభినందనలతో – Ratnam-Rafi**